సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 13, మార్చి 2024 పేజీలు - 8

# ప్రజల్లో ఎన్నికల పట్ల విశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్



## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరోః రానున్న ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించటం జరిగిందని ఎస్పీ చందన దీప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, సిఐలు సత్యనారాయణ, డానియల్, కరుణాకర్, యస్ఐలు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ధ్వజారోహణము, దేవాతాహ్వనము







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవముగా జరగనున్నాయి. రెండవ రోజయిన మంగళవారం దేవాతాహ్వనము, ధ్వజారోహనము చూడముచ్చటగా సాగాయి. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు స్వస్తివచనముతో ప్రారంభమై రెండవ రోజయిన మంగళవారం దేవాతాహ్వనము, ధ్వజారోహనము నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైన ఘటం ధ్వజారోహనము. ధ్వజస్తంభం అధిపతి అయిన గరుత్మంతుని తెల్లటి వస్త్రంపై పసుపు, కుంకుమ, గంధముతో గరుత్మంతుని చిత్రపటాన్ని వేసి అందులోనికి వేదమంత్రాలతో, మూర్తిమంత్రాలతో ఆవాహనము చేశారు. ఆలయ అర్చకులు. గరుత్మంతుని ఆవాహనము చేసిన చిత్ర పటానికి ధ్వజస్తంభానికి కట్టి పసుపు, కుంకుమలతో చేసిన అన్నం ముద్దలను అరగింపుగా ఎగురవేసి నైవేద్యంగా సమర్పించి ముక్కోటి దేవతకు స్వామి వారి కళ్యాణ ఆహ్వనము గరుత్మంతుని ద్వారా అందచేశారు. ఉపనిషత్తులలో శ్లోకాలతో, వేద పారాయనములతో అర్చకులు దేవతలను ఆహ్వనించారు. గరుత్మంతునికి నైవేద్యంగా సమర్పించిన అన్నం ముద్దలను భక్తులకు పంచిపెట్టారు. ఈ అన్నం ముద్దలను సంతానము లేనివారు తింటే సంతాన భాగ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. అన్నం ముద్దలకొరకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి విశేషంగా తరలివచ్చారు. అనంతరము శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిచారు. మాడవీధుల్లో స్వామి వారి అలంకారా సేవ ఊరేగింరు. బ్రహ్మోత్సవాల రెండో రోజు ధ్వజారోహనము పేరుతో గరుత్మంతునికి ప్రత్యేక పూజలు చేయడంతోపాటు, ముక్కోటి దేవతలను వేదమంత్రాలతో, ప్రత్యేక పూజలతో ఆహ్వనించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ ఈవో ఎం. రామకృష్ణారావు, డిఇఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ రఘు, పర్యవేక్షకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

## పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్ః పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పనిచేస్తూ ప్రజలు మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ముగ్గురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ పట్టీలు అందజేసీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతిపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విధంగా పనిచేయాలన్నారు. అప్పుడు పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

***గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత చెక్కు అందజేత***

***పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా***

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.హెచ్.టి.యు విభాగంలో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ నజీర్ సతీమణి సనా సమ్రీన్‌కి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా ఎస్పీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారిరిక రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కట్టడం పై చర్యలు తీసుకోవాలి

## హైకోర్టు స్టే ఉన్నా నిర్మాణం చేశారు



కోదాడ, మేజర్‌న్యూస్ : గుడిబండ రోడ్డులో మహేంద్ర షోరూం దగ్గరలో హైకోర్టు స్టే ఉన్నప్పటికీ అక్రమంగా గది నిర్మాణం చేశారని చేకూరి వెంకటేశ్వర్లు వాపోయారు. ఈ విషయాన్ని మునిసిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరిం చారు. మహేంద్రా షోరూం దగ్గర సర్వే నెం. 759, 762లలోని భూమి విషయం కోర్టు పరిధిలో ఉందన్నారు. కేసు పరిష్కారం అయ్యే వరకు ఎలాంటి నిర్మాణాలు జరపవద్దని కోర్టు ఆదేశాలు ఉన్నట్లు వివరించారు. అధికారులు స్పందించాలని కోరారు.

***పనులు నిలిపివేయించిన అధికారులు***

హైకోర్టు స్టే ఉన్నందు వలన ఎలాంటి పనులు చేపట్టవద్దని మునిసిపల్ అధికారులు వీరబాబు, నాగరాజు ఆదేశించారు. పనులు చేయవద్దన్నారు. విచారణ చేస్తామన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కలెక్టర్లు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

***నల్గొండ జిల్లా బ్యూరో***

మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితాపై వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను



రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ప్రిటింగ్ ప్రెస్‌ను ముందే గుర్తించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ సక్రమ నిర్వహణకు సరైన ప్రణాళిక ముందు నుంచి సిద్ధం చేసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి తప్పులు చేయవద్దన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్‌వో డి. రాజ్యలక్ష్మీ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు రవి కుమార్, చెన్నయ్య, రాములు, సుబ్రహ్మణ్యం, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



సూర్య



# భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టిని అభినందించిన ట్రస్మా



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల నూతనంగా నియమితులైన భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లను భువనగిరికి చెందిన ట్రస్మా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమములో డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, మల్లేశం, జలేందర్‌రెడ్డి,సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## - మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు ఉపాధ్యాయులు చేప్పిన చదువును చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని భువనగిరి మండల విద్యాధికారి నాగవర్దన్ రెడ్డి అన్నారు. గత నెలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో జిల్లా స్దాయిలో విద్యార్దులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనభరచిన విద్యార్దులకు భువనగిరి పట్టణంలోని విద్యానగర్‌లో ఉన్న హ్యాపీ మిడోస్ పై స్కూల్‌లో అభినందన సభను నిర్వహించారు. ఈ సభ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ ఆద్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాటలాడుతు విద్యార్దులు ఈ పోటీ ప్రపంచంలో పోటీ పడి చదివి ఉన్న పదవులలో చేరాలని కోరారు. అందుకు విద్యార్దులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అందుకుంటారని తెల్పారు. ఈ టాలెంట్ టెస్ట్‌ల ద్వార విద్యార్దులలో దాగి ఉన్న నిగూడతను తెలికితియమే లక్ష్యం అని తెల్పారు. త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు విద్యార్దులు నిష్టంతో చదివితేనే ఉన్నత ఫలితాలు అందుకుంటారని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి వనం రాజు, విద్యాసంస్దల చైర్మన్ జయలక్ష్మి,కుకుట్ల శివాని,ఎండి నేహల్, నాయకులు శంకర్, సాయి,తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే కుంభం నిధులతో బోరు ప్రెస్సింగ్



భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని రెడ్డినాయక్ తండాలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి నిధులతో బోరు ప్రెసింగ్, మోటరు బిగించడం జరిగినది. ఈ సందర్బంగా రెడ్డి నాయక్ తండా ప్రజలు ఎమ్మెల్యే కుంభంకు కృతజ్ఞతలు తెల్పారు. రానున్న రోజులలో తమ గ్రామాన్ని మరింత అబివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో భూక్య రఘునాయక్, భూక్యా రమేష్ నాయక్,కాంగ్రేస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా సక్రు నాయక్, బాలు నాయక్,శ్రీను నాయక్, విజయ్ నాయక్, లింగ నాయక్ పాల్గోన్నారు.

## ఎన్‌ఈపికి వ్యతిరేఖంగా ఎఐఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో

# సంతకాల సేకరణ

## - ఉప్పల శాంతి కుమార్



మోత్కూర్, మేజర్‌న్యూస్ఃఎఐఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా ఎన్‌ఈపికి వ్యతిరేఖంగా సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు. అందులో భాగంగా జిల్లా పరిదిలోని మోత్కూర్ పట్టణంలోని సెయింట్ అన్స్ స్కూల్‌లో సంతకాల సేకరణ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గోన్ని మాటలాడుతు విద్యను కాషాయికరణను మరియు ప్రైవేటీకరణ కోసం ఎన్‌ఈపిని తీసుకువస్తున్నారని అన్నారు. రాజ్యంగ స్పూర్తికి వ్యతిరేఖంగా తీసుకు వచ్చిన జాతీయ విద్యా విధానం-2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించారని తెల్పారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నీర్వీర్యం చేసి పేద మద్యతరగతి వర్గాల ప్రజలకు విద్యను దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు. కుట్రలో భాగంగా జాతీయ విద్యా విదానంల వలన 90శాతం విద్యార్దులు నాణ్యమైన విద్యకు దూరం అవుతారని తెల్పారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులుగా హిందుత్వ రాజ్యాన్ని స్దాపించడానికి బాటలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమములో మండల నాయకులు మచ్చ వినయ్,కందుకూరి దినేష్,సిహెచ్ చరణ్,విద్యార్దులు పల్లవి,స్వాతి,ఉమా,రవళి,సంధ్య,మణికంఠ,సూర్య తదితరులు పాల్గోన్నారు.

# పైక క్రీడలు విజయవంతం చేయండి

## రుద్రక్షి నరసింహ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఫ్రెండ్స్ యూత్ పైకా నిడమనూరు వారి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సాయిరాం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ నల్గొండ నందు స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ వారు స్వచ్ఛందంగా బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్తదాన శిబిరం చేపట్టడం చాలా అభినందనీయమని జిల్లాలో ఉన్న ప్రతి స్వచ్ఛంద సంస్థ వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద రక్తదానం శిబిరాలు చేపట్టాలని యువజన సంఘాలను కోరారు. అదేవిధంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమం రెడ్ క్రాస్ సంస్థ చేపడుతుందని అందులో భాగంగా గత మూడు నెలల నుండి జిల్లాలో వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి 60 సంవత్సరాల పైబడిన వయోవృద్ధులకు వారికి ఇంటి వద్ద వైద్యం అందించాలని ఉద్దేశంతో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ప్రాజెక్టు ద్వారా సీనియర్ డాక్టర్లచే వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ దాదాపు 28 సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా ఈరోజు యువకులతో స్వచ్ఛందంగా బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్తదాన శిబిరం చేపట్టడం జరిగిందని యువతను మేలుకొలుపుతున్న జిల్లా రెడ్ క్రాస్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రక్తదాన శిబిరంలో టీ ప్రేమ్ రెడ్డి విజయ్ కుమార్ సాయిరాం అక్షర రాజు శ్రవణ్ వైజాగ్ వర్షిత్ రాజేష్ రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది మీనాద్ శ్రీనివాస్ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ పైకా నిడమనూరు కార్యవర్గ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# పట్టేటి చంద్రయ్య మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : పట్టేటి చంద్రయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో పట్టేటి చంద్రయ్య మృతదేహానికి పార్టీ కండువాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి తన విలువైన సమయాన్ని వెచ్చించి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య,మరాటి రామస్వామి, దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్, గుణగంటి వెంకన్న, యామగాని రమేష్, అలుగునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు ఇటికాల కుశలవ, గుండ గాని వెంకటయ్య, గోరంట్ల శ్రీను, వెలిశాల రవి, కోలా నరేష్, గుండగాని సైదులు, వనం నాగరాజు, గోరంట్ల బాబు,కోల శ్రీను,వనం వెంకన్న, బంటు శ్రీను పాల్గొన్నారు.

# మెపా రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా కోల కరుణాకర్ ముదిరాజ్




చివ్వెంల మేజర్ న్యూస్ః హైదరాబాద్‌లో జరిగిన మెపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం కందగట్ల గ్రామానికి చెందిన కోల కరుణాకర్ ముదిరాజ్‌ను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటణలో తెలిపారు. మంగళశారం తెలంగాణ రాష్ట్రం యూనియన్‌కి రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్‌లు నియామక పత్రంను కరుణాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు, సంఘాలకు అతీతంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జాతి అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని, ముదిరాజుల రిజర్వేషన్ సాధనం కోసం కలిసి కట్టుగా పనిచేస్తానని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చే స్తానని, సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో ఐక్య ఉద్యమాల కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికలకు సహకరించిన ప్రతి సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పలితాలు సాధించాలి

## నల్గొండ లయన్స క్లబ్ ప్రెసిడెంట్ ఎల్.వి కుమార్



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పలితాలు సాధించాలి అని నల్గొండ లయన్స క్లబ్ ప్రెసిడెంట్ ఎల్.వి కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు నందు లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ చేసే పరీక్షల మెటీరియల్‌ను అందజేశారు.అనంతరం పదవ తరగతి ఎగ్జామ్ పైన అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కె వి ప్రసాద్, మదన్ మోహన్, మందడి నర్సిరెడ్డి, మొగుల్లపల్లి భాస్కర్, వీరవెల్లి సత్య నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవీందర్, కె.సతీష్ కుమార్, పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు యూసుఫ్ పాషా, మోహన్ రావ్, ఉపాధ్యాయులు యాదయ్య, కళావతి, గీతవాణి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : చివరి ఆయకట్టు వరకు నీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మంగళవారం మండల రైతులు ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలవల ద్వారా నీటిని విడుదల చేసినప్పటికి మండలానికి నీరు చేరుకోకపోవడంతో రైతులు పై మండలాలైన జలాలపురం, తుంగతుర్తి, మద్దిరాల లకు చెందిన తూముల వద్దకు చేరుకొని నీటినీ కిందికి తీసుకురావడం కోసం తగిన ప్రయత్నాలు చేశారు. అక్కడి రైతులు పైన గల తూములను పూర్తిగా తెరవడంతో దిగువన ఉన్న మండలానికి నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పై అధికారులు తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటిని అన్ని మండలాలలోని చివరి ఆయకట్టు వరకు చేరుకునే విధంగా చర్యలు చేపట్టే రైతులందరికీ న్యాయం చేసి పంట పొలాలు ఎండి పోకుండా కాపాడాలని రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

చిలుకూరు మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని కోదాడ స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



అన్నారు. ఈ రోజు మండలంలోని పోలేనిగూడెం గ్రామం నుంచి 10 కుటుంబాలు హైదరాబాదులో తన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు అన్నారు. వారందరికీ తాను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అందరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారు వాస్తు రేఖ నాగేశ్వరరావు, చిట్టేటి వెంకటేశ్వర్లు, పనస గోపి, మండవ నాగార్జున, మండవ శ్రీకాంత్, కందుల జయరాజ్, మండవ రామయ్య, నాగయ్య, పండ్ల వెంకటేశ్వర్లు, పండ్ల చిన్న, వెంకటి, కొప్పేర వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



దామరచర్ల మేజర్ న్యూస్ః వ్యక్తిగత ఘర్షణకు నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షులు డీసీసీ శంకర్ నాయక్ మీద రంగు పూయడం సరియైనది కాదని, కాంగ్రెస్ పార్టీని, డీసీసీ శంకర్ నాయక్‌ను అనవసరంగా బదనాం చేస్తే సహించేది లేద ని, గణేష్ పాడులో జరిగిన గొడవ వ్యక్తిగతమైనదని, పార్టీలకు సంబంధం లేదని, కొందరు పని కట్టుకొని కాంగ్రెస్ పార్టీపై బుదర జల్లుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు కొమ్ము దాసు, ఆకారపు గోపాల్ అల్లంపల్లి వసంత్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివకుమార్, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ దినేష్, మైనార్టీ ప్రెసిడెంట్ ఖాదర్, జిల్లా కో ఆర్డీనేటర్ సదాం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శివచరణ్ ఉన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్బీఐ ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్బీఐ బ్రాంచ్ ముందు నిరసన తెలిపి బ్యాంక్ మేనజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థను, రాజ్యాంగ విలువలను దిగజార్చే రీతిలో మోడీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానుల నుండి రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన వారి రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంక టనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గుండు లక్ష్మి, కొంపల్లి గంగయ్య, రాములు, స్వాతి పాల్గొన్నారు.

# నల్గొండ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జూకూరి రమేష్

*నల్గొండ జిల్లా బ్యూరో*

రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంటక్‌రెడ్డి విజప్తి మేరకు నల్గొండ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జూకూరి రమేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డితో పాటు 14 మంది నామినేట్ మెంబర్లను నియమిస్తూ ఇవాల రాష్ట్ర వ్యవసాయశాఖ జి.వో.ఆర్.టి.నెం. 332 ను విడుదల చేసింది. ఈ సందర్భంగా కొత్తగా నియమించబడిన అగ్రిక ల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు, మెంబర్లకు మంతిర కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన



నల్గొండ జిల్లా బ్యూరోః మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పలు పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రానికి వెళ్లి ఆ కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన, గైర్హాజరైన విద్యార్థులు, తదితర విషయాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మున్వర్ అమీనాతో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ పరీక్షకి మొత్తం 363 మంది అభ్యర్థులను కేటాయించగా మంగళవారం నాటి పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారని, 352 మంది పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూనరింటెండెంట్ జిల్లా కలెక్టర్‌కి వివరించారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, డిపార్మెంటల్ అధికారులు ఎం.ఏ. ఖలీమ్, సాజీద్, మున్వర్, తదితరులు ఉన్నారు.

# ఆడ, మగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ చందనా దీప్తి

*నల్గొండ జిల్లా బ్యూరో*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఒకవైపు ఇంటి పని చేస్తూనే ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి ఆదాయాన్ని సమకూరుస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకువచ్చేందుకు ముందుగా ప్రతి మహిళా తన ఇంటి నుండి ప్రారంభించాలని, పిల్లలను పెంచడంలో ఎలాంటి వ్యత్యాసాన్ని చూపించవద్దని, ఆడైనా, మగైనా ఒకటేనని, అప్పుడు మాత్రమే సమాజం మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో పాటు మహిళా ఉద్యోగినులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కాంగ్రెస్ ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం పట్ల హర్షం



## ఊరే లక్ష్మణ్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. ఎలక్షన్లో మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్యవైశ్యులకు ప్రకటన చేయడం పట్ల రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, వాస శ్రీనివాస్, పోల అశోక్, ఆర్యవైశ్య నాయకులు, పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఎంపీటీసీ గండు వసంత బస్వయ్య



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపలు చేయడానికి వచ్చి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి వెంకిర్యాల ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు అచ్చయ్య గౌడ్,చెరుకు బాల్‌రాజ్ గౌడ్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో పెన్నులు, ఫ్యాడ్ల పంపిణీ

చిలుకూరు మేజర్ న్యూస్ః జెర్రిపోతుల గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అయేషా ఫౌండేషన్ తరుపు నుంచి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అయేషా ఫౌండేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఫ్యాడ్లు పెన్నులు అందిచారు. ఇట్టి కార్యక్రమానికి హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నిర్వహిస్తామని అధ్యక్షుడు ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌషా బేగం, లింగరాజు, రహీం, జానీ పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### సమ సమాజం నిర్మాణం కోసం

# లింగ వివక్షతకు వ్యతిరేకంగా అందరికి విద్యను అందించాలి

## మహిళల ఆర్థికాభివృద్ధి సహకారం దేశ పురోభివృద్ధికి శ్రీకారం

## – కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి









చింతపల్లి, మేజర్‌న్యూస్ : సమ సమాజ నిర్మాణం కోసం లింగ వివక్షతకు వ్యతిరేకంగా అందరికి విద్యను అందించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా ఉదయా అదిత్యభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి సహకారం దేశ పురోభివృద్ధికి శ్రీకారం అనే నినాదంతో ముందుకు నడవాలని ఆమె అన్నారు. స్త్రీ లేకపోతే మనకు గమనమే లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని ఆమె అన్నారు. నేటి సమాజంలో ఆడ మగ అనే తేడా లేకుండా సమానమైన హాక్కులు సాధించాలని ఆమె కోరుకున్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఉత్తమ మహిళలకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హారి చందన, జిల్లా మహిళా అభివృద్ధి అధికారి సక్కుబాయి, జిల్లా వైద్యాధికారి కొండల్ రావు, సి.డి.పి.ఓలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ నేడు హాజరవనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో 2.గంటలకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు, 2.30గం.లకు పెదనెమిల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఇఫ్‌కో డైరెక్టర్‌గా చిమిర్యాల పీఏసీఎస్ ఛైర్మన్ కొత్తా రఘుపతి



కోదాడ, మేజర్ న్యూస్ : ఇఫ్‌కో డైరెక్టర్‌గా చిమిర్యాల పీఏసీఎస్ ఛైర్మన్ కొత్తా రఘుపతి ఎన్నికయ్యారు. ఇఫ్‌కో డైరెక్టర్‌గా ఎంపిక పట్ల పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకట్టుకున్న బీఆర్ఎస్ సాంస్కృతిక కార్యక్రమాలు





కోదాడ (చిలుకూరు), మేజర్ న్యూస్ : శివరాత్రి సందర్భంగా బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో చిలుకూరులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీటీసీ రమణ నాగయ్య, కడియాల వెంకటి, కస్తూరి సైదులు, అంబాల వెంకటి, వేలాద్రి, కొండ అన్నపూర్ణ, అంబాల రాంబాబు, లింగరాజు, పాషా, మాదారపు శ్రీను, వీరబాబు, రామయ్య, నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించిన మండల కాంగ్రెస్ నాయకులు




తిరుమలగిరిసాగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని తిరుమలగిరి సాగర్ మండల స్టేషన్‌కు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై నారాయణరెడ్డికి కాంగ్రెస్ మండల నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, శౌరి నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, యాదగిరి రెడ్డి, బాలు నాయక్, హచ్చు నాయక్, బిక్కు నాయక్, పాండు నాయక్, తారాసింగ్, రంగసాయి, శంకర్, హనుమ, బొమ్మసాయి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కుల అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండంలోని సింగారం గ్రామానికి చెందిన మునగాల సత్తయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యేను సంప్రదించారు. వెంటనే స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు సత్తయ్యకు రూ. 2,50,000 ఎల్ఓసి మంజూరు చేయించారు. ఇట్టి ఎల్ఓసిను మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్తయ్య ఇంటికి వెళ్లి అందజేశారు. ఎల్ఓసి ఇప్పించి తమను ఆదుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి, అదేవిధంగా సహకరించిన మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులకు సత్తయ్య, ఆయన కుటుంబీకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పోగుల ప్రకాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు కుంభం భూపాల్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, జంగం రాములు, వట్టి వెంకట్ రెడ్డి, కుంభం వెంకట్ రెడ్డి, దేప జాన్ రెడ్డి, కట్టుమల్ల నారాయణరెడ్డి, రఘు, కుంభం రామ్ రెడ్డి, జంగం చంద్రశేఖర్, గజ్జెల నరేందర్, పిట్టల శ్రావణ్, రావుల మల్లేష్, సైదులు, సిపిఐ సీనియర్ నాయకులు కుంభం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్ :** ఆపదలో ఆదుకునే సిఎంఆర్ఎఫ్ మరియు ఎల్వోసిలను



నియోజక వర్గంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమారెడ్డి తెల్పారు. ఈ సందర్భంగా మండల పరిదిలోని హన్మపురం గ్రామానికి చెందిన సత్తయ్య తండ్రి యాదయ్యకు అత్యవసర చికిత్స నిమిత్తం రూ॥2,50వేల చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా కటుంబ సభ్యులు ఎమ్మెల్యే కుంభంనకు కృతజ్ఞతలు తెల్పారు.

# అంబేద్కర్ భనవ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

### కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణం సింగన్నగూడె బైపాస్ వద్ద నిర్మాణ పూర్తి చేసుకుంటున్న అంబేద్కర్ భవనంను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# రామన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి

### సిపియం ఆద్వర్యంలో తహసిల్ధార్‌కు వినతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండలంను కరువు మండలంగా ప్రకటించి నీరు లేక ఎండిన వరి పంటలు పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని, సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపియం మండల కమిటి ఆద్వర్యంలో స్థానిక తహసీల్ధార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరగడంతో భూగర్బజలాల నీటిమట్టం తగ్గడంతో బోర్లు,బావులల్లో నీటి సామర్ధం తగ్గింది. ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి వేసిన వరిపంట ఎండిపోవడంతో రైతులకు దిక్కు తోచని పరిస్థితి నెలకొన్నదన్నదాని,వారు అన్నారు.పంటలు ఎండి పశువులకు గాసంగా మారుతుంటే వ్యవసాయ అధికారులు కనీస క్షేత్రస్థాయి పరిశీలన చేయడంలేదని, దర్మారెడ్డిపల్లి,పిలాయిపల్లి కాల్వలద్వారా నీరందించి భుగర్బజలం నీటిమట్టం సామర్ధ్యాన్ని పెంచాలని, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనావేసి ప్రతీ ఎకరానికి 20 వేల రూపాయలు నష్టపరిహారం అందించి రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రైతుల సమస్యపై ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే సిపియం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, మేక అశోక్,జల్లెల పెంటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్,వైస్ యంపిపి నాగటి ఉపేందర్, మండల నాయకులు బల్గూరి అంజయ్య, గాదె నరేందర్,కల్లూరి నగేష్,కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మారేపల్లి మల్లారెడ్డిని పరామర్శించిన లారీ డ్రైవర్ క్లీనర్ సభ్యులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కోమ్మాయి గుడం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ నాయకులు మారేపల్లి మల్లారెడ్డి ఇటివల గుండె చికిత్స చేసుకొని హైదరాబాదులోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కోమ్మాయిగూడెం లారీ డ్రైవర్స్ క్లీనర్స్ సభ్యులు వెళ్లి, మాల్లరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సత్తయ్య గౌడ్, అధ్యక్షులు అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీశైలం యాదవ్. సహాయ కార్యదర్శి ఆకిటి సంజీవ, గోపగోని సహదేవ గౌడ్, గురజాల సంజీవరెడ్డి, తిరుపాల ఐలయ్య, రేపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభ పరీక్షలో

# మొదటి బహుమతిని గెలుచుకున్న కృష్ణవేణి స్కూల్ విద్యార్ధిని లాస్యశ్రీ

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న నిర్వహించిన ప్రతిభ పరీక్షలో మండల స్థాయిలో కృష్ణవేణి పాఠశాల 10వ తరగతి విద్యార్ధిని టి. లాస్యశ్రీ మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఐ. చందన, టి. లాస్యశ్రీని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుత్తా గోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వి. రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

### మల్లెపాక సాయిబాబా



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం అని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబా అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న పార్టీ బూత్ అధ్యక్షుల విజయసంకల్ప సమ్మేళనముకై మండల కేంద్రము నుండి పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్ ఆధ్వర్యంలో బయలుదేరుతున్న నియోజకవర్గస్థాయి బూతు అధ్యక్షుల సమక్షంలో మాట్లాడినారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హెూమ్, సహకార శాఖ మంత్రి అమిత్షా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 326 మంది బూత్ అధ్యక్షులు తరలి వెళుతున్నారని అన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. 2024 సంవత్సరంలో మూడోసారి మోడీ ప్రభుత్వం బిజెపిని మరోసారి గద్దెనెక్కించాలనే లక్ష్యంతో బూత్ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేశం మొత్తం బిజెపి మోడీ హవా కొనసాగు తుందని, భువనగిరి పార్లమెంట్‌లో బిజెపి హవా కొనసాగుతుందని భారీ విజయంతో భువనగిరి బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# శివాలయానికి వెండి ఆభరణాల బహూకరణ

### గన్నవరపు శారద, రాజశేఖర్ దంపతుల దాతృత్వం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కోదండరామాలయం పునఃప్రతిష్ట ఈ నెల 20న జరగనున్న విషయం తెలిసిందే. ఆలయంలోని అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు, స్వామి వారికి వెండి ఆభరణాలను గన్నవరపు శారద, రాజశేఖర్, సూర్య వంశీ, శివదత్తులు మంగళవారం ధర్మకర్త నాగుబండి రంగాకు అందజేశారు. పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, గరిడేపల్లి లక్ష్మణరావు, పందిరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా బేటీ జన్మదిన వేడుకలు




కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో డెలివరీ అయిన ఆడపిల్లలకు బేటీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, రేవతి వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

# జండాను ఆవిష్కరించిన ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఐద్వా ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని 26వ వార్డులో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెల్పి మాటలాడుతు 1981లో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయబడినది అని తెల్పారు. ప్రజాస్వామ్యం,మానవత్వం,స్త్రీ విముక్తి లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెల్పారు. మహిళలకు సమాన హక్కులు,స్త్రీ విద్య,బాల్య వివాహల నిషేధం,వరకట్న వేదింపు నిరోధానికి ఐపిసి 498 సెక్షన్ ఐక్య ఉద్యమాల సాధించుకున్నామని తెల్పారు. దేశంలో ఎక్కడ మహిళలపై దాడులు జరిగిన అక్కడ ఐద్వ ఉంటుందని తెల్పారు. ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఈనెల 12నుంచి 19వరకు సభ్యత్వం, క్యాంపియన్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో కోశాధికారి కల్లూరి నాగమణి,నాయకులు బండారు యాదమ్మ,భావన, రమ్య, లక్ష్మీ,ఎండి షభన పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఎమ్మార్సీ భవనం

## ఎంపీపీ కార్యాలయంలో ఎమ్మార్సీ ఇరుకు గదిలో కార్యకలాపాలు

## ప్రజాధనం వృధా, పట్టించుకోని అధికారులు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఈ రోజులలో సొంత భవనం ఉండి నిరుపయోగంగా మారింది. పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రం ఎమ్మార్సీ భవనాన్ని నిర్మించారు. భవన నిర్మాణానికి 31 లక్షలు వెచ్చించి తెలంగాణ రాష్ట్ర విద్య, మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా పనులు చేయించారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలో మండల వనరుల కేంద్రం భవనం నిర్మించినా ఎంపీపీ కార్యాలయంలో కేటాయించి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో నిర్వహించే వివిధ సమావేశాలు, శిక్షణ తరగతులను మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో నిర్వహించడం తరుచూ బోధనకు అంతరాయం ఏర్పడుతుంది. నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఉపయోగించుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గొర్రెల కాపరి కసరబోయిన స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి

తుర్కపల్లి మేజర్ న్యూస్ః కుక్కల దాడిలో 40 గొర్రెలు చనిపోయిన కసరబోయిన స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలో కసరబోయిన స్వామికి చెందిన 40 గొర్రెలను తెల్లవారుజామున వీధి కుక్కలు వేటాడి చంపడం జరిగింది. జీఎంపీయస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ మాట్లాడుతూ తుర్కపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో 40 గొర్రె పిల్లలు చనిపోవడం చాలా బాధాకరమని దీని వలన సుమారు మూడు లక్షల వరకు కసరబోయిన స్వామి కుటుంబానికి నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు వీధి కుక్కల దాడిలో గొర్రెలు చనిపోతున్నాయని, మరోవైపు చిన్న పిల్లల పైన దాడులు చేస్తున్నాయని అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని వాటిని నివారించడంలో తగు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీధి కుక్కలని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, స్థానిక వార్డ్ మెంబర్ కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కన్నెరబోయిన చంద్రయ్య, జీఎంపీఎస్‌మండల కార్యదర్శి పిడుగు బాబు, పసుల సత్యనారాయణ, పిడుగు కిష్టయ్య, బింగి బాలయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు తిరుమలేష్

నడిగూడెం,మేజర్‌న్యూస్:భవన నిర్మాణ కార్మికుల ను ఆదుకోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటీయూ)మండల అధ్యక్షుడు పల్లపు తిరుమలేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లా దారు. సంక్షేమబోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వాలన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు ,కార్మికులకు పని ముట్లు కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ఈకార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చిక్కుల్లా ఉపేందర్,గోలి వీరబాబు,మహిమూద్,వల్లెపు శ్రీనివాస్, మల్లెలవెంకన్న,గుంజ పెద్ద వెంకన్న,గుంజ తిరుమలేష్ వీరస్వామి,మురళీ, ప్రసాద్,సోమయ్య,అంజి పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చివేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోదీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. ఛత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఏఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోదీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెచ్చెరిగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది. మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎంట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే.

సూర్య





### ఎరుకల కులస్తుల సమస్యల పై

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలసిన ఎరుకల సంఘం

భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తులు ఎదుర్కోంటున్న సమస్యలపైన పరిష్కరించాలని కోరుతు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని వారి నివాసంలో తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లోకీని రాజు నాయకత్వంలో యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ ఆద్వర్యంలో కలసి వినతి పత్రంను అందించారు. అనంతరం మాటలాడుతు గత ప్రభుత్వ హయంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎరుకల ఎంపవర్మెంట్ స్కీం కింద రూ॥60కోట్లు, తెలంగాణ వ్యాప్తంగా 138 పందుల సహకార సంఘాలకు ప్రభుత్వ భూములు కేటాయించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకునే విధంగా అమలు చేయాలని, హైద్రాబాద్ కేంద్రంగా "ఎరుకల ఆత్మ గౌరవ భవనం"ను నిర్మించి ఇవ్వాలని కోరారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 లో ఉద్యోగాలు పొందుటకు ఎకలవ్వ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఎరుకల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. కమీషన్‌కు ఉరుకల సామాజిక వర్గానికి చెందిన వ్యవక్తికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమములో కోనేటి నర్సింహ, గోపాల్, రమేష్, యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, పాతపల్లి నర్సింహ, రుద్రాక్షి నరసింహ పాల్గోన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పిల్లుట్ల శ్రీనివాస్

## ఎమ్మెల్యే



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : బీఎస్పీ నాయకుడు పిల్లుట్ల శ్రీనివాస్ హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. బజ్జూరి వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు***

చెవుల నాగేశ్వరరావు, గోపి, మండవ నాగార్జున, మండవ సీతారాం, కందుల జయరాజు, మండవ రామయ్య, మండవ నాగయ్య, వెంకటేశ్వర్లు, చిన్న వెంకటి, కె వెంకటేశ్వర్లు తదితరులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



బీబీనగర్, మేజర్, న్యూస్ః మండలంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి, జంపల్లి భట్టుగూడెం, బీబీనగర్, గూడూర్, నెమురగోముల, జియాపల్లి గ్రామాలలో సీసీ రోడ్లు, కమ్యూనిటి భవనాలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా లబ్దిదారులకు క ళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాలను ముందుకు తీసుకపోవడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా పాలన అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోళి నరేందర్ రెడ్డి, గండు వసంతబస్వయ్య యాదవ్, టంటం భార్గవ్, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు సురంటి సత్తి రెడ్డి, నాయకులు సందిగారి బస్వయ్య, బండారు ఆగమయ్య గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, టంటం జహంగీర్, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, బెండె ప్రవీన్, బద్దం వాసుదేవ రెడ్డి, సామల వేణు, సతీష్ నాయక్, రాజేందర్ నాయక్, గోపి నాయక్, వీరు నాయక్, వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్తువులు ప్రభుత్వం కొనుగోలు చేయాలి : గంజీ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : చేనేత సహకార సంఘాలలో మాస్టర్ వీవర్స్ దగ్గర పేరుకుపోయిన వస్త్రాల నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేత తీవ్ర సంక్షోభంలో అవస్థలు పడుతుందని అన్నారు. చేనేత కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి లేదు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర నగదును పెంచి అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార వ్యవస్థ బలహీనంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. చేనేత బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షలు నగదు, రాష్ట్రంలోని అన్ని మగ్గాలకు అనుబంధ వృత్తులకు జియో టాగ్ వేసి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. చేనేత ముడి సరుకులు, రంగులు, రసాయనాలు, నూలు ధరలపై కేంద్రం వేసిన జిఎస్టిని తగ్గించ డానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నేతన్న భీమా పై వయోపరిమితిని సడలించి అందరికీ వర్తింప చేయాలని, ప్రతి చేనేత కార్మికుడికి ఈఎస్ఐ, హెల్త్ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల కార్మికుల రుణాలు మాఫీ చేసి 80 శాతం రాయితీతో రుణాలు ఇవ్వాలని, ప్రతి చేనేత కార్మికుడికి ఇంటి స్థలం ఇచ్చి వర్క్ షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని, ప్రభుత్వ సిబ్బంది యూనిఫారాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో చేనేత వస్త్రాలను పంపిణీ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు, మగ్గం నేసే పతి కార్మికుడికి త్రిఫ్ట ఫండ్ పథకం, చేనేత మిత్ర అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న 6నెలల త్రిఫ్ట పండు చేనేత మిత్ర, చేనేత భీమా డబ్బులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం బడ్జెట్లో 1200 కోట్ల రూపాయలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ద్వారా వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య, ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, మిర్యాల అశోక్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి శ్రీరంగం, గడ్డం దశరథ, ఏల శ్రీనివాస్, వృత్తి సంఘాల నాయకులు కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసిల గురించి మాట్లాడే హక్కు కవితకు లేదు : రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న గౌడ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట్ల కవితకు లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రాక్ హిల్స్ కాలనీ బీసీ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, బీసీ సంఘాల నాయకులుగా ఎన్నో సార్లు పూలే విగ్రహం పెట్టాలని వినతిపత్రాలు ఇచ్చిన కూడా పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. కనీసం బీసీ సంఘాల నాయకులని కలవడానికి ఇష్టపడని కేసిఆర్ అధికారంలో ఉండి కులగణన గురించి ఏనాడు ఆలోచించని బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బీసీల గూర్చి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉన్నదని విమర్శించారు. బీసీలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని అన్నారు. ఎన్నికల మ్యానిపెస్టోలో పెట్టిన విధముగా అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం చేయడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశ వ్యాప్తంగా కులగణన చేస్తాం అని, 50 శాతం రాజకీయ రిజర్వేషన్ల వేస్తామని ఇప్పటికే రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగింది అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఏనాడు కూడా బీసీ కార్పొరేషన్‌కి నిధులు విడుదల చేయలేదని, 33 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన చరిత్ర కేసిఆర్‌ది అని దుయ్య బట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకి అడుగడుగున అన్యాయం జరిగిందని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ కులగణన అసెంబ్లీ తీర్మానం చేయడం జరిగిందని, కులగణన జరిగిన తర్వాతనే బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశ్యం తోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయడం జరిగిందని, కులగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభత్వం ఏర్పడి 3 నెలలు కూడా దాటకముందే బిఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకి 50 శాతం స్థానాలు అంటే 9 పార్లమెంట్ స్థానాలు ఇచ్చి నిరూపించుకోవాలని అన్నారు. బీసీ లకి కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. 2014 లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు బయట పెట్టకుండా ఉండి, ఆ సర్వే వివరాలు బయట పెడితే బీసీ ల జనాభా ఎంత ఉన్నదో తెలుస్తుందని కుట్ర పూరితంగా వ్యవహరించి నేడు బీసీలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క కపట ప్రేమ చూపించడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్, గిరి శివ, కత్తుల కోటి, చింతపల్లి గోపాల్, ఎలుగు పాండు ముదిరాజ్, కుడుతాల నాగరాజు నరేందర్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.